# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 24 మార్చి, 2025 | పేజీలు : 06




వివరాలు మెయిన్‌లో

ఉగాది నుండి సన్నబియ్యం అందిస్తాం....



## సాగర్ ప్రాజెక్టుకు

# భద్రత ఉన్నట్లా?.. లేనట్లా..?

### అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎందుకంత నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అసలు భద్రత ఉన్నట్లా? లేనట్లా? ప్రాజెక్టుకు అగ్ని ప్రమాదం సంభవిస్తే మీన మేషలు లెక్కిస్తూ ఉండవలసిందేనా.ఈ విషయంలో భద్రత ఏమాత్రం లేదని కచ్చితంగా చెప్పొచ్చు. ప్రత్యేక రక్షణ దళం ప్రాజెక్టు చుట్టూ పహారా కాస్తున్నా అది పేరుకు మాత్రమే అని స్పష్టం అవుతుంది. అందుకు గత బుధవారం సాయంత్రం సాగర్ ప్రధాన డ్యాం దృశ్య కేంద్రంపై భాగంలో తెలంగాణ ప్రాంతం వైపు ఎడమ ఎర్త్ డ్యాం మీద జరిగిన అగ్ని ప్రమాదమే ప్రాజెక్టుకు భద్రత లేదన్న విషయం నిలువెత్తు సాక్షంగా నిలుస్తుంది. ప్రాజెక్ట్ పై విద్యుదాఘాతం వలన అగ్ని ప్రమాదం జరిగి కిలోమీటర్ల మేర మంటలు వ్యాపించే వరకు ప్రత్యేక రక్షణ దళం ఉండి కూడా ఎందుకు నిర్లక్ష్యం వహించింది. ప్రధాన డ్యామ్ చివరి గేట్లకు ఆనుకొని జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఉన్నది.అగ్నిప్రమాదం సంభవించినప్పుడు దావనంలా వ్యాపించిన అగ్ని కీలలు విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి కొద్ది మీటర్ల దూరంలోనే ఉండగా విద్యుత్ ఉత్పత్తి కేందం వెనుక భాగాన విద్యుత్ ట్రాన్స్ మీట్ అయ్యే ఓడి యార్డ్ ఉన్నది. ఈ ఓడి యార్డ్ కు ఆనుకొని ప్రాజెక్ట్ యొక్క నాన్ ఓవర్ ఫ్లో సెక్షన్ ఉంది ఈ ఓడి యార్డులో విద్యుత్ ఉత్పత్తి చేసే ఎనిమిది టర్బైన్లకు సంబంధించిన ఎనిమిది హై వోల్టేజ్ హెవీ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయి. వీటికి అతి సమీపంలోనే ఆసమయంలో దట్టమైన అగ్ని కీలలు చెలరేగుతున్నాయి గాలివాటంతో పొరపాటున అవి హెవీ ట్రాన్స్ఫార్మర్ను తాకి అవి పేలితే ప్రమాదం ఎంత తీవ్రంగా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుంది.రెండు తెలుగు రాష్ట్రాలకు జీవనాడి అయి

ఇంత పెద్ద బహుళార్థ సార్థక ప్రాజెక్టుకు అగ్ని ప్రమాదం సంభవిస్తే కనీసం ఇక్కడ ఒక అగ్నిమాపక కేంద్రం ఉండాలన్న ప్రతిపాదన ఎందుకు రాలేదు.ఇక్కడఅగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ సిబ్బంది 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్గొండ నుంచి వచ్చేసరికి చాలా ఆలస్యం అవుతుంది దీనితో నష్టం భారీగా వాటిల్లె ఆకాశము లేకపోలేదు . స్థానికంగా ఇది టైగర్ రిజర్వు ఫారెస్ట్ కావటం దీనితో చెట్లు, పిచ్చి మొక్కలు, ఎండు గడ్డి ఎక్కువగా ఉండటంతో ఇవి ఎక్కువ భాగం ప్రమాదవశాత్తు జరిగే అగ్నిప్రమాదాలకు కారణమవుతున్నాయి.ఒకపక్క అంతర్జాతీయ పర్యాటక కేందంగా ఉండి స్థానికంగా అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి , ప్రభుత్వ కళాశాలలు, విద్యాసంస్థలు, ప్రభుత్వకార్యాలయాలు,జాతీయ రహదారులు,దుకాణ సముదాయాలు ఉండగా ఇక్కడ ఒక అగ్నిమాపక కేందం అనేది ఇంతవరకు లేకపోవడం విస్మయం కలిగిస్తుంది. పాలకులు అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేందం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులను పూర్తి చేయాలి




వివరాలు మెయిన్‌లో

## చంద్రబాబును విమర్శించే స్థాయి కెసిఆర్‌కు లేదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విమర్శించే స్థాయి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు లేదని టీడీపీ రాష్ట్ర నాయకుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి 11 సంవత్సరాలు దాటినా ఇంకా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. చంద్రబాబును విమర్శించనిదే కేసీఆర్‌కు రోజు గడవదని, పది సంవత్సరాల్లో అభివృద్ధి చేయకుండా ఇప్పుడు చంద్రబాబును నామ స్మరణతో మళ్లీ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## డాక్టరేట్ అందుకున్న బత్తిని రాజుగౌడ్




**ప్రజాపక్షం/గుండాల;** సామాజిక సేవకుడు బత్తిని రాజు గౌడ్ సేవలను అంతర్జాతీయ పీస్ విశ్వవిద్యాలయం గుర్తించి పాండిచ్చేరి తమిళనాడు పట్టణంలో ఆదివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వ విద్యాలయ ఇంచార్జీ ప్రతినిధులు, ప్రొఫెసర్ డా. చల్లద్రి, వైస్ ఛాన్సలర్ డా. ప్రభోద్ రాజేంద్రన్, చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యూఎన్‌ఐపిసి డా. లక్ష్మీకాంతం, చైర్మన్‌డా. వెంకటరత్నం చేతుల మీదుగా రాజుకు డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అవార్డులు అభరాలు కాదని మరింద బాద్యతను పెంచుతాయని అన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వ విద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటి వారికి సహాయం అందించడమే తన లక్ష్యం అని ఆయన అన్నారు.

## ఆశ్రమానికి వంద కేజీల బియ్యం అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గార్లపాటి ఉదయ్‌కిరణ్ హిమబిందు దంపతుల కుమార్తె వేదశ్రీ శ్రీవాత్సవ జన్మదినాన్ని పురస్కరించుకోని ఆదివారం ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్‌కు వంద కేజీల బియ్యాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది తడకమళ్ల రామరంగారావు మాట్లాడుతూ అనాధ పిల్లలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు అందిస్తున్న సహకారం వెలకట్టలే నిదన్నారు. అనాధ చిన్నారులు దాతలు అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోని మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. శ్రీదేవి, రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.



## ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన మిర్యాలగూడ యువకుడు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు కమల్‌కుమార్ కుమారుడు అభిషేక్ తన 19 ఏండ్ల వయస్సులోనే ఇండియన్ నేవీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అభిషేక్ రామయ్య డిఫెన్స్ అకాడమిలో ఇంటర్ పూర్తి చేసిన అనంతరం గత జూలై మొదటి వారంలో ఆల్ ఇండియా నేవీ ఎస్‌ఎస్‌ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ రాయగా వెలువడిన ఫలితాల్లో ఇండియన్ నేవీలో కొలువు సాధించి సీనియర్ సెంకడరీకి రిక్రూట్ అయ్యాడు. అభిషేక్ ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించడం పట్ల రామయ్య డిఫెన్స్ అకాడమి డైరెక్టర్ రామయ్య, శ్రీనివాస్, శంకర్, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్, రంగయ్య, సక్కుబాయి, రాజ్యలక్ష్మి, తల్లిదండ్రులు, బంధువులు అభినందించి ఆదివారం ఆలయ ప్రాంగణంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాయమ్య డిఫెన్స్ అకాడమి డైరెక్టర్ రామయ్య మాట్లాడుతూ తమ డిఫెన్స్ అకాడమి నుంచి ప్రతి సంవత్సరం అత్యధిక సంఖ్యలో ఇండియన్ నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికవుతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం అభిషేక్‌తోపాటు మరో ఆరుగురు నేవీకి ఎంపికైనట్లు తెలిపారు. ఇండియన్ నేవీకి ఎంపిక కావడానికి అభిషేక్ చాలా కష్టపడ్డాడని, సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## ముందుగా గుర్తిస్తే టిబి వ్యాధి నివారించవచ్చు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** టిబి వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారించవచ్చని వెన్నెల ఆసుపత్రి వైద్యులు మామిడి నరేష్ అన్నారు. ఆదివారం వరల్డ్ టిబిడే సందర్భంగా జిల్లా కేంద్రంలో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం టిబి వ్యాధిగ్రస్తుల కోసం రూ.2కోట్ల వరకు నిధులు ఖర్చు చేస్తుందన్నారు. టిబి బ్యాక్టీరియా ప్రతి సంవత్సరం 5లక్షల మంది వరకు వ్యాపిస్తుందని చెప్పారు. రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, కప్పంలో రక్తం రావడం, రాత్రిపుట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, త్వరగా అలసిపోవడం, చాతినొప్పి లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. వీటన్నింటికి సంకేతం టిబి వ్యాధి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టిబి రోగుల కోసం ప్రత్యేక మెడిసిన్‌తో పాటు రూ.500నగదు ఇస్తుందన్నారు. 4నెలల నుండి 6నెలల వరకు జాగ్రత్తలు తీసుకుంటే తగ్గుముఖం పడుతుందన్నారు. ఇది ఎక్కువ కాలం ఉంటే ఒకరి నుండి మరోకరికి వ్యాపిస్తుందన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో టిబి వ్యాధిపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వహకులు బయ్య దయాకర్, నారాయణ, నాగరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## యజమానికి సెల్‌ఫోన్ అందజేత



**ప్రజాపక్షం/చిట్యాల:** దొరికిన సెల్‌ఫోన్‌ను తిరిగి దానిని యజమానికి అప్పగించిన సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక సిపిఐ పార్టీకి చెందిన బొలుగూరి లింగయ్య మునుగోడు మండలం పులిపలుప గ్రామంలో తన వ్యక్తి గత పనిని ముగించుకుని తిరిగి చిట్యాలకు వస్తుండగా మార్గమధ్యలో మండలంలోని నేరడ గ్రామంలో సుమారు రూ. 25వేల విలువ గల సెల్‌ఫోన్ దొరికింది. దానిని తీసుకుని చిట్యాలకు వచ్చిన లింగయ్య తన పార్టీ సహచరులకు విషయం తెలియజేసి, ఫోన్ యజమాని నేరడ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పలస మల్లయ్యగా గుర్తించారు. ఆయనకు సమాచారాన్ని అందజేసి పలువురు సమక్షంలో సెల్‌ఫోన్‌ను అందజేసి పలువురు మన్ననలను పొందారు లింగయ్య. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, నాయకులు షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## నీరు లేకుంటే మానవుడి మనుగడే లేదు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** నీరు లేకపోతే మానవుడి మనుగడే లేదని ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలని న్యాయవాధి, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ గౌరవ సలహదారులు జె శశిధర్ అన్నారు. ఆదివారం ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఇంటి గోడలపై స్టిక్కర్లను అంటిస్తూ నీటి పొదుపుపై ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దటి ఎక్కువగా ఉంటుందని ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో నీటి గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, వర్షా కాలంలో వచ్చిన ప్రతి నీటి చుక్కను వడిసిపట్టి భూమిలో ఇంకే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీంతో నీటి సాంద్రత పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్, కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, సభ్యులు వందనపు శ్రీదేవి, మాడిశెట్టి శ్రీనివాస్, సోమ హేమమాలిని, శ్రీనివాస్, దేవరశెట్టి నాగరాజు, కొక్కుల సంపత్ బంగారు ప్రదీప్ పాల్గొన్నారు.



## సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మునగాల:** గ్రామాలాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధుల కింద మంజూరైన ఐదు లక్షల రూపాయలతో సిసిరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల సహకారంతో గ్రామాలాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జానకిరెడ్డి, సుమన్‌రెడ్డి, బోళ్ల వెంకటరెడ్డి, ముస్కుల సైదిరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, తక్కెళ్లపాటి సాయి, బోళ్ల ఆదిరెడ్డి, నర్రా సుధాకర్‌రెడ్డి, కొండ నాగారాజు, రాంపంగుసైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి స్కాలర్‌గా షేక్ రసూల్‌మియా ఎంపిక



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణానికి చెందిన షేక్ రసూల్‌మియా తమిళనాడు చైన్నైలోని డాక్టర్ ఎంజిఆర్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ప్రవేశ పరీక్ష, ఓరల్ ప్రజంటేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 4వ ర్యాంకు సాధించి పిహెచ్‌డి సీటు సాధించారు. ఇప్పటికే ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 129 వ ర్యాంకు సాధించి మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి, జాతీయ స్థాయిలో స్విమ్మర్‌గా, కబడ్డి ప్లేయర్‌గా రాణించి కోదాడ పట్టణ ప్రజల మన్ననలు పొందారు. ఎంజిఆర్ యూనివర్శిటికి చెందిన డాక్టర్ ఎం.మహాలింగం, ప్రొఫెసర్ అండ్ అడిషినల్ హెడ్ పర్యవేక్షణలో శారీరక దృడత్వంపై మెడిసిన్ బాల్ శిక్షణ, అధిక తీవ్రత విరామ శిక్షణ వివిక్త, మిశ్రమ ప్రభావాలు, సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. కోగైడ్‌గా హైద్రాబాద్ సింబయేసిస్ యూనివర్శిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోవిందస్వామి వ్యవహరిస్తారని, తనను పిహెచ్‌డి చేయమని ప్రోత్సహించిన అన్నయ్య డాక్టర్ హుస్సేన్‌జాని, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ముస్లింలకు రంజాన్ కిట్లు పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పవిత్ర రంజాన్ మాసంలో పట్టణంలోని 120 మంది పేద ముస్లీం కుటుంబాలకు జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీఫ్ పట్టణంలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో రంజాన్ కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదర సోదరీమణులు రంజాన్ ఉపవాస దీక్షలను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదల ముస్లీంలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో పల్లె కిశోర్‌కుమార్, ఇమ్రాన్, తాజ్‌బాబా, జరీనా, యాదగిరి, అమీర్‌అలీ, షాహీర్, రఫీ, సీతారాం, సందీప్, ఫహీం, రషీద్, అహ్మద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



# బ్రిటీష్ సామ్రాజ్యవాదులను వణికించిన యోధుడు భగత్‌సింగ్



**ప్రజాపక్షం/కోదాడ:** బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ గురు సుఖదేవ్ ఆత్మ త్యాగాలు అజరామరమని ప్రజా చైత న్యవేదిక బాధ్యుడు రాయపూడి వెంకటేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి లు అన్నారు. ఆదివారం ఎంఎస్ కళాశాలలో భగ త్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మతోన్మాద శక్తులు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టా లని, దేశంలోని విద్యార్థి యువజన మేధావులు ఈ దుశ్చర్య లకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో హరికిషన్‌రావు, బడుగుల సైదులు, మస్తాన్, రాపర్తి రామ నర్సయ్య, రాఘవరెడ్డి, రాధకృష్ణ, ఉదయగిరి, వేణు, అప్పి రెడ్డి, జాఫర్, లక్ష్మి నారాయణ, హనుమంతరావు, ఖాజా రవి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తన ప్రాణాలను తున ప్రాణంగా అర్పించిన మహా నాయకుడు భగత్‌సింగ్ అని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో భగత్‌సింగ్ 96వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, నందిగామ సైదులు, గడ్డం వినోద్, సరికొండ నాగరాజు, అనంత్, కోటి తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కోదాడ:** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యా నికి ఎదురు నిలిచిన యువ కెరటం భగత్‌సింగ్ అని వారి ఆశయసాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో భగత్‌సింగ్ సెంటర్‌లో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం. ముత్యాలు, దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, నక్క గోపి, మరియన్న, ఏడుకొండలు, షేక్ జానీ, ఇటికాల శేషయ్య, గంటెల శ్రీను, భూమా శ్రీను, వెంకటరత్నం పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో...

ప్రజాపక్షం/సూర్యాపేట: సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పోరాట కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నాయకులు ముల్కలపల్లి







రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో...

సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ స్వాత్రంత్ర ఉద్యమంలో పోరాడిన తీరును గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో యువత ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, నాయకులు నర సయ్య, పరశురాం, విజయ్, సయ్యద్, లింగయ్య, గులాం హుస్సేన్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులపై యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధీరావత్ లింగానాయక్ పిలుపుని చ్చారు. భగత్‌సింగ్ 94వ వర్ధంతిని ఆదివారం పార్టీ కార్యా లయంలో నిర్వహించగా ఆయన మాట్లాడుతూ ఆనాడూ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ బ్రిటిష్ వారిపై రాజీ లేని పోరాటాలు సాగించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి సీపీఐ మండ లాల కార్యదర్శులు ఎండి.సయ్యద్, జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న, పోలేపల్లి ఉదయ్‌కుమార్, నర్సమ్మ, విజయ లక్ష్మి, అలివేలు, నాగమ్మ, జయ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** జాతీయోధ్యమ స్ఫూర్తిని కొన సాగిద్దామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ, ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెన్నికల్ రాష్ట్ర కో కన్వీ నర్ రమావత్ లక్ష్మణ్‌నాయక్‌లు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడైన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, కిరణ్, సంతోష్, నరేష్, ఎస్ఎఫ్ఐ మండల గర్ల్స్ కన్వీనర్ పూజ, నందిని, మంజుల, హారిక, రూప, శ్రీజ తది తరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేందంలో అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్బంగా వారి



చిత్రపటాలకు పూలమాలలు వేసి పించారు. ఈ సంద ర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ మాట్లా డుతూ దేశం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ జాతీయోద్యమంలో పాల్గొని జైల్లో ఈ వీరులను ఉరికంబా నికి బలి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య పటేల్, కొండ్రెడ్డి గిరి, కొట్టం యాదయ్య, బాలకిషన్, జిల్లా శేఖర్, అనిమల్ల రవి, కిరణ్, చింటూ, యాదగిరి, మహేష్, గిరి, రామరాజు, జంగయ్య, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో: మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వారి వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగింది మన దేశం కోసం పోరాడే ప్రాణ త్యాగాలు చేసినటువంటి నాయకులు వారికి వారి ఫోటోకు దండేసి నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య, పల్లె మల్లేష్, ఈదరాములు, పగ డాల లింగయ్య, ఎడ్ల ముత్తయ్య, ఎండి సరుప్దిన్, పగడాల పెద్ద అంజయ్య, యాచారం శేషగిరి, ఎండి బాబా, గ్యార రాములు, పంపు యాదగిరి, సీత వెంకటయ్య, యాచారం నరసింహ, మల్లయ్య పాల్గొన్నారు.




**ప్రజాపక్షం /మునుగోడు:** భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజవాదులను గడగడలాడించిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పురి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పర బోయిన సతీష్, బండారు శంకర్, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, దుబ్బ వెంకన్న, తిరందా శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు పుల్కరం ఆంజనేయులు,గోస్కొండ మల్లేష్,చాపల విప్లవ కుమార్, బొలుగురి వంశీ,పగిళ్ల బాబు, జి రాము,ఏ నాగ రాజు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆది వారం జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి ఎడేల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాన్ని యువత కొనసాగించాలన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయ కులు గుగులోతు రాజారాం నాయక్, గోపగాని రవి, నిమ్మల ప్రభాకర్, నాగరాజు, విక్రం పాల్గొన్నారు.


**ప్రజాపక్షం/మక్తల్:** షాహిద్ భగత్‌సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి అజయ్ అధ్యక్షత వహించగా పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్.కిరణ్ లు ముఖ్య వక్తలు గా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్లు తెంచి భారతదేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర, స్వేచ్ఛ, సమానత్వం, కాంక్షించిన ఉరికంబానీ ముద్దాడి ప్రాణాలనే తృణప్రాయంగా అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్య, జిల్లా నాయకులు అజయ్ గోపి, నాయకులు జ్యోతి, వెంకటేశ్, స్వాతి, పౌర్ణమి, నాని రాజు ఉన్నారు.

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** దోపిడీ విద్వేషాల్లేని సమసమాజ నిర్మాణమే సర్దార్ భగత్ సింగ్ ఆశయమని వక్తలు కొనియాడారు. భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల 94 వర్ధంతి సందర్భంగా వక్తల పిలుపు ఆది వారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 94 వర్ధంతి సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలో ని రాజేందర్ నగర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహం దగ్గర ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దోపిడి, పీడన, విద్వే షాలు అని సమాజమే భరత్ దశలోనే బ్రిటిష్ సామ్రాజ్యవా దుల నుండి దేశాన్ని విముక్తి చేయడంతో పాటు భారతదే శంలో సమ సమాజాన్ని స్థాపించడాన్ని వ్యక్తిగత విరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాఘ వాచారి పాలమూరు అధ్యయన వేదిక, ఖలీల్ తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య, శ్రీదేవి చైతన్య మహిళా సంఘం, మన్యంకొండ తెలంగాణ ప్రజా ఫ్రంట్ , సుభాష్ డిటిఎఫ్ నాయకులు శ్రీశైలం, వెంకటేశ్, వామన్‌కుమార్, సతీష్, తెలంగాణ విద్యావంతులు వేదిక, సృజన డిటిఎఫ్ విజయకుమార్ టిఎఫ్‌టిచే. ఖాజమైనుద్దీన్ ప్రముఖ కవి, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఎ.తిమ్మప్ప, సయ్యద్, సైదద్దీన్, కేసి, వెంకటేశ్ పాల్గొన్నారు.






# ఆర్యవైశ్యుల మండల అధ్యక్షుడిగా బిళ్ళకంటి ఎన్నిక





**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** ఆర్యవైశ్య మహాసభ నార్కట్ పల్లి మండల, పట్టణ,యువజన,మహిళ విభాగాల నూతన కమిటీల ఎన్నిక లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని వాసవి భవన్లో నిర్వహించిన ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా సంఘం జిల్లా అధ్యక్షుడు తేరటుపల్లి చంద్రశేఖర్,రాష్ట్ర నాయకుడు కాచం సత్యనారాయణ,జయిని రాములు పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికను ఆర్యవైశ్య మహాసభ మండల నూతన మండల అధ్యక్షుడిగా బిల్లకంటి శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షునిగా ఇడుకుల్లా బిక్షమయ్య,పట్టణ అధ్యక్షునిగా పసునూరి శ్రీనివాసులు,యువజన విభాగం మండల అధ్యక్షునిగా ఇడుకుల్ల సంపత్,గౌరవ అధ్యక్షునిగా సల్లా సతీష్,ఉపాధ్యక్షునిగా బండారు సుధీర్, రంగా వెంకటేశ్వర్లు, కార్యదర్శి రేపాల శివశంకర్, సభ్యులుగా బండారు శేఖర్,పసునూరి శివరాం,తడకమళ్ళ వీరప్రసాద్, రంగా సాయి కృష్ణ,రంగా రాజులతో ఏనుకున్నారు. అదేవిధంగా యువజన విభాగం పట్టణ కమిటీ నూతన అధ్యక్షునిగా పసునూరి సంపత్ కుమార్, గౌరవాధ్యక్షునిగా రంగ మహేష్ కుమార్,ఉపాధ్యక్షుడిగా బండారు సందీప్,కోశాధికారిగా గట్టు వికాస్, కార్యదర్శి గర్రె వెంకన్న సభ్యులుగా బండారు రవిశంకర్,అర్థం ఫణిందర్, రంగా దేశ సాయి,మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా కర్నాటి రమాదేవి కార్యదర్శి బండారు కవిత కోశాధికారి బిళ్ళగండి గీత ఉపాధ్యక్షులుగా నల్లగొండ గీత,బండారు రాధిక రంగా సుజాతాలు, మహిళా విభాగం పట్టణ కమిటీ అధ్యక్షురాలుగా వెలగొండ స్వాతి కార్యదర్శి గరే కళావతి,కోశాధికారి భాసెట్టి పద్మ,ఉపాధ్యక్షురాలుగా మురారిశెట్టి దివ్య ,బండారు సంధ్య, రంగా శైలజ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి భాస్కరరావు,నాయకులు దోశపడి ప్రసాదు, సల్ల వాసుదేవు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** మైసిగండి మైసమ్మ తల్లిని బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ దర్శించుకున్నారు. ఆదివారం మైసమ్మ తల్లి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ మైసమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి,రఘుమారెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా



**ప్రజాపక్షం /నార్కెట్ పల్లి :** మండలంలోని ఎల్లారెడ్డి గూడెం లో నిర్మానుషంగా ఉన్న సర్వీస్ రోడ్డు పనులు తొందరగా చేపట్టాలని సిపి(ఎం) ఆధ్వర్యంలో నార్కట్ పల్లి అద్దంకి హైవేపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ ఈ రోడ్డు పనులు చేపట్టి దాదాపు ఆరు నెలలు గడుస్తున్న ఇంతవరకు రోడ్డు పూర్తి చేయలేదని, సర్వీస్ రోడ్డు 16 ఫీట్లు వేయాల్సి ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం 8 ఫీట్లు సర్వీస్ రోడ్డు మూడు ఫీట్లు డ్రైనేజ్ తో కుదించారు. ల్యాండ్ అక్రిషన్లో భూమి తీసుకున్నప్పటికీ రోడ్డు వెడల్పు చేయడంలో కుదించడం చాలా ఇబ్బందికరం దీనివలన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. అంతేకాకుండా ఇక్కడ ప్రతి నెల అమావాస్యకి లక్ష మంది తగ్గకుండా చెరువుగట్టు దేవస్థానానికి వస్తుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు,మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, అంతటి సత్యనారాయణ,బిఎస్‌పి నాయకులు మేడి వాసు, అశోక్, సిరిపంగి దిలీప్, దండు శంకర్, హుస్సేన్,బొంగు లింగయ్య, భామండ్లపల్లి సైదులు, గురువు ఎల్లయ్య, కొండూరి యాదయ్య, బొడ్డుపల్లి శ్రీను,చిక్కుల సుగుణమ్మ, పార్వతమ్మ,రాములు, బిక్షంలు పాల్గొన్నారు.

## రంజాన్ కానుక పంపిణీ



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** ముస్లిం ల పవిత్రమైన పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో రంజాన్ పండుగ కానుకను ముస్లింలకు పంపిణి చేశారు. ఆదివారం స్థానిక జీస్టార్ ఫంక్షన్ హాల్ లోఎండీ.సర్వర్ అలీ సారధ్యంలో నిరు పెద ముస్లిం మహిళలకు నిత్య అవసరాల సరుకులు, చీరలు పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యుడు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్, సట్టు సత్తయ్య పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధిః** రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన యుబి గార్డెన్ ఫంక్షన్ హాలు యజమాని ఒబేదుల్లా షరీఫ్ పేద ముస్లిం సోదరులకు అందించే రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన మహబూబ్ నగర్ ఇప్పుడు ఎంతో ప్రశాంతంగా ఉందని ఇదే పరంపరను కొనసాగిద్దాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలీ, సాజిద్, మాజీ కౌన్సిలర్ ప్రశాంత్, జుబ్బేర్, లతీఫ్ , మల్లెపోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిశీలన

**ప్రజాపక్షం/మక్తల్ః** ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు స్టేజ్ 2 పంప్ హౌస్ గొల్లపల్లి శివారు దగ్గర ఉన్నటువంటి ప్రభుత్వ భూములను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధ్యక్ష తరహా పాలనకు బిజెపి కుట్ర



**ప్రజాపక్షం/ఎర్రవల్లి/ఇటిక్యాలః** భారతీ జనతా పార్టీ డి లిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల ఉనికి లేకుండా చేయడానికి కుట్రలు చేస్తుందని బహుజన సమాజ్ పార్టీ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఆదివారం ఆయన ఎర్రవల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఉత్తరాది రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీకి పట్టున ప్రాంతాలను డి లిమిటేషన్ ద్వారా నూతన నియోజకవర్గాలుగా ఏర్పాటు చేసి అధ్యక్షతరహా పాలనను కొనసాగించడానికి తెరలేపిందన్నారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ లాంటి పెద్ద పార్లమెంటు స్థానాలు ఉన్న రాష్ట్రాలలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హిందుత్వ మరియు, బిజెపికి పట్టున్న ప్రాంతాల ద్వారా నూతన నియోజకవర్గాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, అలంపూరు అసెంబ్లీ అధ్యక్షుడు శశివర్మ, తేజ, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్, రాజు, ఆకేపోగు భాస్కర్, మధు, భీమన్న, ఉపేందర్, రామకృష్ణ, ధర్మవరం, రాముడు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ పరిధికి సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా నియోజకవర్గంలోని 940 మంది లబ్దిదారులకు 9.40 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ పేద ప్రజలకు వరం లాంటిదని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి హామీని నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ధ్యేయం

**ప్రజాపక్షం/ మానవపాడు ః** అల్లంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామ ఈ గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘం అధ్యక్షుడు తమ గ్రామాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నాశాయశక్తులకృషి చేస్తానని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి అన్నారు. ఆదివారం అల్లంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానవపాడు మండలం జల్లా పురం గ్రామానికి చెందిన ఎసీకస బిసి ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలకు పది మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ నిస్సాయ స్థితిలో ఉన్న వాళ్లకు ఆసరాగా చెక్కులు త్వరగా వచ్చే విధముగా కృషి చెయ్యడంతో వచ్చిన చెక్కులను ఆదివారం ప్రభుత్వ అధికారుల ద్వారా ఎమ్మెల్యే విజయ్డు చేతుల మీదుగా చెక్కులను అందజేయించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి, సామాజిక కార్యకర్త శాంతకుమార్ గ్రామ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యువకుడి శవం లభ్యం

**ప్రజాపక్షం/ బిజినేపల్లి ః** మండలంలోని కారుకొండ గ్రామ సమీపంలోని కేఎల్ఐ కాలువలో గుర్లు తెలియని 25 సంవత్సరాల యువకుడి శవం లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం అటుగా వెళ్తున్న రైతులు కేఎల్ఐ కాలువలోని నీటి పై తేలిన యువకుడి శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని కాలువలో నుంచి బయటకు తీసి శవ పంచనామా చేసి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. మృతుడిని ఎవ్వరైనా గుర్తిస్తే బిజినేపల్లి పోలీసు స్టేషన్లో సంప్రదించాలని సూచించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన అధ్యక్షుడికి సన్మానం


**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా టపాల రామంజనేయులు కి ఎర్రవల్లి మండల బిజెపి మండలం శాఖ టీమ్ సభ్యులు మండలం అధ్యక్షులు జగదీష్‌రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షులు కేకేరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, మహేశ్, తదితరులు సన్మానం చేశారు.



# గ్రామాల్లో ఆర్ఎంపిల ఇష్టారాజ్యం

## చేసేది తక్కువ.. నొక్కేది ఎక్కువ... మితిమీరుతున్న ఆర్ఎంపిల ఆగడాలు...

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** పల్లె ప్రజల అమాయకత్వాన్ని ఆర్ఎంపీలు ఆసరాగా తీసుకుంటున్నారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ ప్రాంతాల వరకు వందల సంఖ్యలో ఆర్ఎంపీలు, పీఎంపీలు వైద్యులు పుట్టుకోస్తున్నారు. ఎలాంటి విద్యార్హత లేకున్నా ఆర్ఎంపీ, పీఎంపీలుగా చెలామణి అవుతున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీ, పీఎంపీలు, ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా వైద్యం చేసెస్తున్నారు. ఇలా చేయడం నేరమని తెలిసినప్పటికి ఏమవుతుందిలే అనే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీరి ఆగడాలను కట్టడి చేయాల్సిన ఆరోగ్య శాఖ చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నారు. సాధారణంగా గ్రామాల్లో జ్వరం, దగ్గు వస్తే స్థానికంగా ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలు, ఆశ్రయిస్తుంటారు. కానీ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలు, పీఎంపీలు, దగ్గర ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా పేషెంట్లు కనిపిస్తుంటారు. ప్రథమ చికిత్సలు చేయాల్సిన చోట నర్సింగ్ హోంల తరహాలో క్లినిక్‌లు కొనసాగిస్తున్నారు. ఇష్టానుసారంగా రక్త, మూత్ర పరీక్షలు చేస్తున్నారు. ఫార్మసీ చేసి నిర్వహిస్తూ నకిలీ మందులు విక్రయిస్తూ జనాలా ప్రాణాలు హరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువడుతున్నాయి. గతంలో ఆర్ఎంపీ, పీఎంపీలపై డిఎంహెచ్ఓ అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేసిన ఘటనలు ఉన్నాయి. అయితే డిఎంహెచ్ ఓ అధికారుల అండదండలతో అనుమతులు తెచ్చుకుని యధావిధిగా తమ దందాను కొనసాగించడం కొసమెరుపు.




**నిబంధనలు ఇలా...**

నిబందన ప్రకారం ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. ఎలాంటి ఇంజెక్షన్లు ఇవ్వకూడదు. ఎవరైనా జ్వరంతో బాధపడుతూ వస్తే సాధారణ మాత్రలే ఇవ్వాలి. తీవ్రత ఎక్కువగా ఉంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిఫార్సు చేయాలి. కొందరు ఆర్ఎంపీలు తమ పరిధి దాటి చికిత్సలు చేస్తున్నారు. ప్రతి సమస్యకు ఇంజక్షన్ ఇచ్చేస్తున్నారు. ఎక్కువ మోతాదులో యాంటీబయోటిక్స్ స్థిరాయిడ్స్ వంటివి సూచిస్తున్నారు. గర్భిణులు, చిన్న పిల్లలకు ఎలాంటి చికిత్స చేయకూడదు. ఫార్మసీ సర్టిఫికెట్లు దగ్గర ఉంచుకుని మందుల దుకాణాలు నిర్వహించడం కూడా నిబంధనలకు విరుద్ధమే ఇలాంటి డమ్మీ డాక్టర్లపై ఫిర్యాదుల పరంపర కొనసాగుతుంది.

**జిల్లా వైద్యాధికారులు అరకొర దాడులు...**

జిల్లాలో ఫిర్యాదులు అందినప్పుడు జిల్లా వైద్యాధికారులు అప్పుడప్పుడు జిల్లాలోని పలు ఆర్ఎంపీ డాక్టర్లకు సంబంధించిన ప్రాథమిక చికిత్స కేంద్రాలపై దాడులు నిర్వహిస్తున్నారు. పరిమితికి మించి వైద్యం అందిస్తున్న వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అనంతరం ఆర్ఎంపీ డాక్టర్లు తమకేమి పట్టనట్లుగా వారి వైద్యం కొనసాగిస్తున్నారు.

**చర్యలు తీసుకుంటాం**
**డీఎంహెచ్ఓ డా.సిద్దప్ప**

ఆర్ఎంపీలు ఇష్టానుసారంగా వైద్యం చేయకూడదు. ప్రథమ చికిత్స వరకు మాత్రమే పరిమితం చేసుకోవాలి. ఇంజక్షన్‌లు వేయడం, సైలెన్‌లు పెట్టడం, అపరేషన్లు చేయడం చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయి. ప్రజలు ప్రభుత్వాసుపత్రుల్లో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఆర్ఎంపీలపై పలు ఫిర్యాదులు వస్తున్నాయి. తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం.

# పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/కామేపల్లి:** పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పాత లింగాల గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలోని హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్ భవనాన్ని ప్రారంభించారు. రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో కమ్యూనిటీ టాయిలెట్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా అమలు చేస్తుందని తెలిపారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గత బిఆర్ఎస్ పెద్దలు దివాళ తీయించారని ఆరోపించారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా ఇందిరమ్మ ప్రభుత్వంపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలు తమకు ఏ సమస్య ఉన్న ప్రభుత్వానికే నేరుగా చెప్పుకోవచ్చని అన్నారు.

**-పలు గ్రామాల్లో శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన ఎంఎల్ఏ కోరం**

**నష్టపరిహారం చెల్లించాలని రైతుల వినతి...**

సీతారామ ప్రాజెక్ట్‌లో భూమి కోల్పోతున్న నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎంఎల్ఏ కోరం కనకయ్యకు నిర్వాసిత రైతులు వినతి పత్రం అందించారు. రైతుల దీన పరిస్థితిని సిపిఎం నేతలు దుగ్గి కృష్ణ ఎంఎల్ఏకు వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్, పత్తే అహ్మద్, తోటకూరి శివయ్య, మద్దినేని రమేష్, కామేపల్లి సొసైటీ వైస్ ఛైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, లకావత్ సునీత లక్ష్మీ నారాయణ,మాజీ ఎంపీపీ సరిరామ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్యనారాయణ, ఆర్ గోపిరెడ్డి, నరసింహనాయక్, డి రామకృష్ణ, అనురాధ, డి వేణు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారాదేవీ, ఏపీవో శ్రీరాణి, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన ఎఐటియుసి

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ సహాయంతో ముందస్తుగా అరెస్టులు చేయించడాన్ని ఏ.ఐ.టి.యూ.సి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ఖండించారు. ఆదివారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో అరెస్టైన మధ్యాహ్న బోజన పథకం కార్మికులను కలుసుకుని, సంఘీబావం తెలిపారు నిమ్మటూరి రామకృష్ణ. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న బోజన పథకం కార్మికుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, ఇప్పటికే గత 14 నెలలుగా కోడిగుడ్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 9 ,10 తరగతుల మెనూ చార్జీలు ఇప్పటికి రాలేదని, 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్నం భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యూ.సి సత్తుపల్లి మండల అధ్యక్షులు తెలగారపు రామారావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు కొత్తపల్లి జరీనా, ధరావత్ శ్రీలక్ష్మి, తెలగారపు కనకదుర్గ, నిమ్మటూరి కృష్ణవేణి, గుంటూరు విజయలక్ష్మి, కృష్ణమ్మ, కంటెపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నియోజక వర్గంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. ఆదివారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనేటి విందుకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరయ్యారు. మాజీ వైస్ సర్పంచ్ వెంకటేశ్వర్లు మనవరాలి వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మండల ఉపాధ్యక్షులు తాతా వెంకటేశ్వర్లు ఇంట్లో జరిగే కార్యక్రమానికి అజయ్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం గణేశ్వరం గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు దుంప రవి ఇంట్లో జరిగే వేడుకకు హాజరయ్యారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీ నందు శివాయిగూడెం మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ ఇంట్లో జరిగిన వేడుకలో అజయ్‌కుమార్ పాల్గొన్నారు. టేకులపల్లిలో చిలకల వెంకటనర్సయ్య, తంగెళ్ల ఉపేందర్ ఇంట్లో జరిగిన వేడుకల్లో అజయ్‌కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, టేకులపల్లి సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరునాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, పగడాల నాగరాజు, మాజీ సర్పంచులు హరిప్రసాద్, మెంటెం రామారావు, నాయకులు పిన్ని కోటేశ్వరరావు, కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, దొంగల తిరుపతిరావు, సింహాద్రి, తుమ్మలపల్లి మోహన్‌రావు, యాసా రామారావు, సంగయ్య, హన్మంతరావు, ఎల్లబాబు, గోవర్ధన్, అశోక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

**-పోలీస్, డాక్టర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**
**-ప్రారంభించిన సిపి సునీల్ దత్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పని ఒత్తిడిని అధికమించి మానసిక ఉల్లాసం పొందెందుకు క్రీడలు దోహదపడతాయని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఆదివారం రఘునాథపాలెం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పోట్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ఎస్ అకాడమీ సారథ్యంలో పోలీసులు, డాక్టర్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. దీనిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పోలీస్ టీమ్‌లో సునీల్ దత్ బ్యాటింగ్, బౌలింగ్ చేసి ఆకట్టుకున్నారు. మ్యాచ్ పూర్తయ్యేంత వరకు గ్రౌండ్‌లోనే ఉన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడితో ఉండే పోలీసులు, వైద్యులకు ఆటవిడుపుగా ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. పలువురు పోలీసులు, వైద్యులు సరదాగా ఆడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ప్రసాదరావు, నరేష్‌కుమార్ , ఏసిపి రాజిరెడ్డి, సైబర్ క్రైమ్ ఫణికుమార్, సిఐలు ఉస్మాన్ షరీఫ్, భానుప్రకాష్, శ్రీహరి, రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ సాగర్, ప్రవీణ్‌కుమార్, ప్రముఖ వైద్యులు అసాధారణ్, కూరపాటి ప్రదీప్, మేదరమెట్ల అనిల్, సురేష్, రవి, ముష్పంత్, కోచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పోలీస్ జట్టుపై డాక్టర్స్ జట్టు విజయం సాధించింది.

# జోరుగా సిండికేట్ దందా

**-1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు**
**-అధికారుల కనుసన్నల్లోనే సిండికేట్ వ్యాపారం**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కొత్తగూడెం పట్టణంలో సిండికేట్ దందా జోరుగా సాగుతోంది. రెక్కాడితే గాని డొక్కాడని బీద బడుగు ప్రజలు రోజంతా కష్టపడి సాయంకాల సమయంలో సేదతీరుటకు మద్యాన్ని సేవిస్తూ ఉంటారు. ఇదే అదునుగా చేసుకొని మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్న మద్యం వ్యాపారులు, కొత్తగూడెం చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, లాంటి ప్రాంతాలు 1/70 చట్టంలో ఉన్నప్పటికీని మద్యం వ్యాపారులు తమ దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. మద్యం సిండికేట్ మొదలైన నాటినుండి నేటి వరకు తానే ఏక చత్రాధిపత్యం న్ని సాగిస్తూ తనకెవరు ఎదురులేరంటూ విచ్చలవిడి గా మద్యం అధిక రేట్లకు అమ్ముతున్నారు. వైన్స్, బార్, షాపుల నందు దొరికే మద్యాన్ని బెల్ట్ షాపుల నందు ఒక క్వార్టర్ బాటిల్ కు 20 నుంచి 40 రూపాయలు అధికంగా వసూళ్లు చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణంలో జరిగే ఈ సిండికేట్ దందా ద్వారా ఒక రోజుకు సుమారుగా కొన్ని లక్షల రూపాయల డబ్బును దండుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది మద్యం త్రాగి అనారోగ్య పాలవుతున్న, చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న అవేవీ పట్టినట్లుగా వ్యవహరిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సిండికేట్ల వ్యాపారులు తమ ఏజెంట్లను నిలుపుకొని వారి ద్వారా బెల్టు షాపులను ఏర్పాటు చేసి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే జరుగుతుండడం గమనార్హం. సిండికేట్ వ్యాపారం చేస్తున్న బడా బాబులను ప్రశ్నిస్తున్న వారిని బెదిరింపులకు గురిచేస్తూ ఉన్న సంఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని సిండికేట్ వ్యాపారాన్ని నిలుపుదల చేయాలని పట్టణ ప్రజల మాటగా ఉంది.

# భగత్‌సింగ్ త్యాగఫలమే స్వాతంత్ర్యం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భగత్‌సింగ్ త్యాగఫలమే స్వాతంత్ర సమర శంఖారావానికి నాంది పలికిందని సమరయోధుల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని దాని ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో రాజ్‌గురు సుఖదేవ్‌లతో కలిసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుయోధుడు భగత్‌సింగ్ అని అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఉద్యమించాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరమ ఇమ్మానియేట్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, కొమరం హనుమంతరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రహీం, ఏఐటియూసి మండల కార్యదర్శి కుంట సహాదేవ్, మండల నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి, శివ, సురేందర్, సూర్యనారాయణ, నర్సింహారావు, కాంతారావు, సతీష్, శివ, ఏఐవైఎఫ్ నాయకులు ప్రశాంత్, గణేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



**సిపిఐలో పలువురి చేరిక...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి రమేష్, కొమరం బాబు, బొమ్మల శంకరయ్య, బొమ్మల నారాయణ సిపిఐ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలు తీర్చేది కమ్యూనిస్టు పార్టీ అని, ఈ ప్రాంతంలో ఏ కష్టం వచ్చినా కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అందువల్లనే కమ్యూనిస్టు పార్టీలో చేరామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరమ ఇమ్మానియేట్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, కొమరం హనుమంతరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రహీం, ఏఐటియూసి మండల కార్యదర్శి కుంట సహాదేవ్, మండల నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి, శివ, సురేందర్, సూర్యనారాయణ, నర్సింహారావు, కాంతారావు, సతీష్, శివ, ఏఐవైఎఫ్ నాయకులు ప్రశాంత్, గణేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడుదాం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**





**ప్రజాపక్షం/వైరా :** దేశస్వాతంత్ర్యంకోసం బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల అతి పిన్న వయస్సులో ఉరికొయ్యను ముద్దాడిన భగత్‌సింగ్ ఆశయస్ఫూర్తితో మతాలమధ్య విద్వేషాలు రెచ్చగొట్టి మతోన్మాదంతో దేశాన్ని పరిపాలిస్తున్న మతోన్మాద బిజేపిపై పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సబ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం వైరా డివిజన్ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 94వ వర్థంతి సందర్భంగా వైరా పట్టణంలో భారీఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన స్థానిక రింగ్‌రోడ్డు వద్ద జరిగిన సభలో వారు ప్రసంగించారు. దేశమాత విముక్తి కోసం విజయమో వీరమరణమో అంటు స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీలేని పోరాటం చేసిన వారికి నిజమైన నివాళులర్పిద్దామని అన్నారు. వారి ఆశయాలను సాధించేందుకు రాజీలేని పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సబ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటి సబ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల వైరా మండలాల కార్యదర్శులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, మాగంటి తిరుమలరావు, దొడ్డపునేని కృష్ణార్జున్‌రావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కొంగర సుధాకర్, చింతనిప్పు నరసింహారావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్‌రావు, హరి వెంకటేశ్వరరావు, మల్లెంపాటి రామారావు, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, కష్టజీవులు, కార్మికులు, కర్షకుల పార్టీ సిపిఐ

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి**



**ప్రజాపక్షం/భద్రాచలం :** సిపిఐ పేదలు, కర్షకులు, కష్టజీవుల పార్టీ అని సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్రజెండా అని, దీనికి ఎన్నటికీ ఎదురులేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం చర్ల మండల పరిధిలోని సుబ్బంపేట పంచాయితీ క్రాంతిపురం సిపిఐ గ్రామశాఖ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అనునిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికి, ఒక వర్గానికి పరిమితమైంది కాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రతిష్ట కోసం శక్తి వంతన లేకుండా కృషి చేయాలన్నారు. పోడు సాగు చేసుకునే వారందరికీ పట్టాలు అందించి రైతు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. వలస ఆదివాసీల పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఎస్టి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, ఐటిడిఏ ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ప్రతీ పంచాయితీలో సిపిఐ తరుపున ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 25 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సబ్కా ఎర్రయ్య, సహాయ కార్యదర్శిగా ఎలకం రామయ్య, సోడి సమ్మయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి సభ్యులు చల్లా లక్ష్మీనారాయణ, వెంకటేష్, రామకృష్ణ, రాము, లక్ష్మి సమ్మక్క, రామక్క, శ్రీను తదితరులున్నారు.

## మూడ్రోజుల్లో మాడవీధుల స్థల సేకరణ ప్రక్రియ పూర్తి కావాలి




**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం రామాలయం చుట్టూ ఏర్పాటు చేయతలపెట్టిన మాఢవీధుల స్థల సేకరణ ప్రక్రియ మూడ్రోజుల్లోగా పూర్తి చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీరామనవమి, పట్టాభిషేకం ఏర్పాట్లపై ఆయన ఎంపి బలరాంనాయక్‌తో కలిసి అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరామనవమికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని, మాఢ వీధుల విస్తరణ పనులను ఆయన చేతుల మీదుగా ప్రారంభిస్తారని చెప్పారు. శ్రీరామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున మంచినీరు, మజ్జిక ప్యాకెట్లు సిద్దంగా ఉంచాలని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మద్యం షాపులు ఆ రెండు రోజుల పాటు మూతవేయాలని, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంఎల్‌వే డా.తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడి ఏపిఓ రాహుల్, ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ దామోదర్ రావుతో పాటు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశం మహా మేధావిని కోల్పోయింది..




**ప్రజాపక్షం/కారేపల్లి:** భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావిని దేశం కోల్పోయిందని పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంగులోతు అజయ్ అన్నారు. ఆదివారం సింగరేణి మండలం గాంధీనగర్ నందు పిడిఎస్‌యూ, పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలామల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్‌సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని అన్నారు. నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాకేష్, నాయకులు దేవా, నరేందర్, ఈసాల జంపన్న, వినోదు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్వాతంత్ర్య సమర యోధుడు షాహిద్ భగత్ సింగ్ ఆశయాలను సాధించాలని నేలకొండపల్లి సీపీఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం లోని కర్నాటి కృష్ణయ్య నగర్ లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గోప్ప యోధుడు అని తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భగత్ సింగ్ ఆశయాల కోసం ఉద్యమించాలి అన్ని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత పట్ల అవలంబిస్తున్న విధానాంపై నేటి యువతరం ఉద్యమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎచ్చెర్ల గౌరీ శంకర్, గుడిమెట్ల శ్రీనివాస్ రావు, బుడుగు మాధవరావు, గుగులోతు స్వామి, రేపాకుల సైదులు, మహేశ్వర అప్పారావు, పిట్టల వెంకన్న, సీపీఎం నాయకులు కొల్లి గోపాలరావు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కోరం ఇఫ్తార్ విందు



**ప్రజాపక్షం/ఇల్లందు:** రంజాన్ పవిత్రమాసంలో అత్యంత నిష్టతో ఉపవాసాలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్థానిక సింగరేణి క్రీడా మైదానంలో ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినాన్ని చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులను ముస్లిం సోదరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిల్లా శ్రీనివాస్, భార్గవ్, ఎస్కే జాని, సయ్యద్ జానిపాషా తదితరులు పాల్గొన్నారు.